**Government City College (A)**
Nayapul, Hyderabad
Affiliated to Osmania University
Accredited with 2.76 $B^{++}$ Grade
https://gdcts.cgg.gov.in/charminar.edu

# REPORT ON SEMINARS/CONFERENCES/WORKSHOP/FDP

Department: **Political Science**

Date: 22.08.2023 to 24.08.2023

Title: **SOCIAL SCIENCES IN THE CONTEMPORARY ERA: EMERGING NEW DIMENSIONS AND DYNAMICS**

1. **Keynote Address**: Prof.G. Haragopal (Retd) Professor, Dept. of Political Science, University of Hyderabad, Hyderabad.

2. **List of resource persons:**

- **Prof.V.S. Prasad**, Former Director, NAAC
- **Prof. Pardhasaradhi (Retd)** Professor. Dept. of Public Administration, Osmania of University, Hyderabad.
- **Prof. Lal Mervin Dharmasiri** Senior Professor and Chair of Geography University of Kelaniya, Sri Lanka
- **Prof.Dr. Debalina Dutta** Senior Faculty, School of Communication, Journalism and Marketing, Massey University, New Zealand.
- **Prof. Nirmala Doraisami**, Professor of Public Administration, University of Durban, Durban, South Africa.
- **Prof. G. Srinivas Reddy,** Dean Aurora's Busines School, Hyderabad
- **Dr. Ajay Gudavarthy,** Associate Professor Dept. of Political Science, Jawaharlal Nehru University, New Delhi.

The three-day international conference on Social Sciences in the Contemporary Era: Emerging New Dimensions and Dynamics was conducted at Government City College from 22.08.2023 to 24.08.2023 Organized by the Department of Political Science & Public Administration. As part of the programme agenda, the programme was started by the Principal, on this occasion our city college Principal Prof. P. Bala Bhasker in his opening presidential address has explained the significance of social sciences in the society as well as the importance of the conference. The Chief Guest of the Programme Prof. R. Limbadri, Chairman of the Telangana State Council for Higher Education has explained in detail about Need for the social sciences and the introduction of technology in them for the creation of employment. The Guest of honour Prof.D. Ravinder Vice-Chancellor of Osmania University said that the introduction of a new curriculum is the need of the hour to strengthen social sciences. The Keynote Address Speaker Prof.G. Haragopal (Retd Professor, Dept. of Political Science, University of Hyderabad,

has elaborated on the development of social sciences and the role of social scientists in the changing order of the world. However, he categorically laid emphasis on the declining behaviour of human beings regarding moral values and taking care of fellow human beings, he said that human beings reach reached moon through Chandran yaan by using technological advancements but he did not overcome the prejudices in the society and materialistic way of life. However, in the valedictory session, Chief Guest Prof. V.S. Prasad Former NAAC Director said that the social scientists are in crisis in attracting the students towards social sciences and he advised that they should put collective efforts to build trust among students as well as parents. Another guest of honour Prof. K. Seetharama Rao Vice-Chancellor Dr. B.R. Ambedkar Open University has said that the curriculum should be revised with the inclusion of technological advancements. In this conference, a total of 180 participants participated and 88 participants presented their papers.

Participants: 260

# Government City College (Autonomous)

Nayapul, Hyderabad, Telangana State, India.

(Affiliated to Osmania University)

**DEPARTMENT OF POLITICAL SCIENCE & PUBLIC ADMINISTRATION**

Organizes

## 3-Day International Conference

**SOCIAL SCIENCES IN THE CONTEMPORARY ERA: EMERGING NEW DIMENSIONS AND DYNAMICS**

**22.08.2023-24.08.2023**

## Inaugural Programme

### Welcome Address

**Dr. Aijaz Sultana**

Head, Department of Political Science

### About Conference

**Dr. L. Tirupathi**

Assistant Professor of Political Science ,Convener

### Chief Guests



**Prof. R. Limbadri**

Chairman, Telangana State Council of Higher Education, Telangana State



**Smt. V.Karuna IAS**

Secretary To Education & Commissioner of Collegiate Education, Government of Telangana

### Guest of Honour



**Prof. D. Ravinder**

Vice - Chancellor Of Osmania University, Hyderabad

### Keynote Address



**Prof.G. Haragopal**

(Retd) Professor, Dept. of Political Science, University of Hyderabad

### Chair



**Prof. P. Bala Bhaskar**

Principal, Govt City College(A), Hyderabad

### Date & Time

22-03-2023 At 10:30

### Venue:

At Great Hall

### Vote of Thanks

**Dr. K. Bhaskar**

Assistant Professor of Political Science

## Chief Guest Prof.R.Limbadri




## Keynote address by Prof.G.Haragopal




## Unveiling of Conference Proceedings




Government City College (Autonomous)
Inaugural Programme
Chief Guest


Government City College (Autonomous)
Chief Guest


Organizes
Welcome Address
Dr. Aijaz Sultana
Head, Department of Political Science
Chief Guest

# Press Clippings

## సాంకేతికత సమాజాభివృద్ధికి తోడ్పడాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి

**దిశ, చార్మినార్:** సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించుకుని మానవ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి సూచించారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో రాజనీతిశాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 'అంతర్జాతీయ సదస్సు' ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. కంప్యూటర్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతున్నప్పటికీ, సామాజిక శాస్త్రాల అధ్యయనానికి కూడా విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న కోర్సుల్లో చేరడం ద్వారా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని వెల్లడించారు. ఉస్మానియా వీసీ ఆచార్య డి. రవీందర్ మాట్లాడుతూ ఉస్మానియా విద్యాలయం సామాజిక శాస్త్రాల ప్రయోగశాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు అనేక దేశాల నుండి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయానికి వస్తున్నారని చెప్పారు. ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఆచార్య జి. హరగోపాల్ మాట్లాడుతూ సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యతను



మాట్లాడుతున్న ఆచార్య ఆర్. లింబాద్రి

ఇవ్వటం వల్ల మానవుడిలో నేరప్రవృత్తి, మానవ సంబంధాల్లో హింస పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కృత్రిమమేధ మంచి పరిణామమే కానీ, దాని పర్యవసానం ఏ విపరీతాలకు దారి తీస్తుందోననే అనుమానాన్ని వెలిబుచ్చారు. అధ్యాపకులు ఏ జ్ఞానాన్నైనా మానవీయ కోణంలోనుండి మాత్రమే అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య పి. బాల భాస్కర్, పార్థసారథి, సౌజన్య, సుల్తానా పాల్గొన్నారు.

దిశ Wed, 23 August 2023
https://epaper.dishadaily.com/c/73265550

## సమాజ అభ్యున్నతికి పాటు పడాలి

చార్మినార్: సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించుకొని మానవ సమాజ అభివృద్ధికి పాటు పడాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతిశాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో జరగనున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న కోర్సులలో చేరటం ద్వారా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొవచ్చన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.రవీందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా విద్యాలయం సామాజిక శాస్త్రాల ప్రయోగశాలని అన్నారు. ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ.. సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ... సమకాలీన అవసరాలను బట్టి సామాజిక శాస్త్రాల తీరు తెన్నులను మార్చుకోవాలన్నారు. తిరుపతి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ శంకర్, డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్ యాదయ్య, అనిల్, డాక్టర్ రాణి పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న లింబాద్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్

23/08/2023 | Hyderabad(Charminar) | Page : 13
Source : https://epaper.sakshi.com/

బుధవారం, ఆగష్టు 23, 2023 వేద న్యూస్ www.vedhanews.in 4

## సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించాలి

### -తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి



నవతెలంగాణ

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించాలి

- తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య ఆర్.లింబాద్రి



నవతెలంగాణ - ధూల్‌పేట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక శాస్త్రాలకు అన్వయించుకుని..మానవ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతిశాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో జరుగనున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగంలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతియేటా పెరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ సగటు మరింత ఎక్కువని ముఖ్యంగా మొదటి తరం మహిళల ప్రవేశం రోజురోజుకూ పెరుగుతుండడం స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళల బహుముఖీన ప్రగతి కేంద్రంగానే ఆయా సమాజాల ప్రగతి సాధ్యమవుతుందని అన్న అంబేద్కర్ ఆలోచనను ఆయన గుర్తుచేశారు. కంప్యూటర్ కోర్సులకు ఎక్కువ ప్రాధాన్యత పెరుగుతున్నప్పటికీ..సామాజిక శాస్త్రాల అధ్యాయనానికి కూడా విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న కోర్సులలో చేరడం ద్వారా ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని చెప్పారు. ఈ సదస్సులో పత్ర సమర్పకులు ఆయా సామాజిక శాస్త్రాల పాఠ్యప్రణాళిక తీరుతెన్నులను, బోధనాపద్ధతులను గురించి విస్తృతంగా చర్చించాలని సూచించారు.

**ఉస్మానియా విద్యాలయం.. సామాజిక శాస్త్రాల ప్రయోగశాల**

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.రవీందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా విద్యాలయం సామాజిక శాస్త్రాల ప్రయోగశాలని అన్నారు. అందుకే దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటు అనేక ఇతర దేశాలనుండి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయానికి వస్తున్నారని చెప్పారు. ఈ సామాజిక స్పృహ వలనే ఈ విశ్వవిద్యాలయం అనేక ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రయోగాత్మకమైన, నిర్మాణాత్మకమైన సంస్కరణలను విశ్వవిద్యాలయంలో ప్రవేశపెడుతున్నామని, అందులో భాగంగానే నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని అమలు చేయబోతున్నామన్నారు. దీని వలన విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకోవడం, ఉద్యోగాలు పొందడమే కాక ఉపాధి అవకాశాలను అందించగలరని వివరించారు.

**సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలి**

ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ..సామాజిక సంక్షోభాలను నివారించే పరిశోధనలు జరగాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సంబంధాలను వైజ్ఞానిక శాస్త్రాలు తెలియజేస్తే.. మానవసంబంధాల గురించి సామాజిక శాస్త్రాలు మాట్లాడతాయని అన్నారు. తల్లీదండ్రుల ఒత్తిడి కారణంగా ఐఐటీలలో సాంకేతిక శాస్త్రాలను అధ్యయనం చేసే విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా సామాజిక శాస్త్రాలవైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వడం వలన మానవుడిలో నేరప్రవృత్తి, మానవ సంబంధాల్లో హింస పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సుఖవంతమైన జీవితం కాక అర్థవంతమైన జీవితమే ఉన్నతమైనదని అనారు. కృత్రిమ మేధ మంచి పరిణామమే కానీ, దాని పర్యవసానం ఏ వైపరీత్యాలకు దారి తీస్తుందోననే అనుమానాన్ని వెలిబుచ్చారు. అన్నీ పనులు కృత్రిమ మేధ చేస్తే మనిషి ఏం చేయాలని ప్రశ్నించారు. శాస్త్రజ్ఞానం చంద్రమండలం వరకు పెరిగింది కానీ.. మానవీయత మాత్రం కుంచించుకు పోతున్నదని అన్నారు. కుటుంబంలో, సమాజంలో వైరుధ్యాలు సహజమే కానీ, వీటిని పరిష్కరించుకుంటూ అందరూ కలసిమెలసి జీవించాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు ఏ జ్ఞానాన్నైనా మానవీయ కోణంలో నుండి మాత్రమే అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. సమకాలీన అవసరాలను బట్టి సామాజిక శాస్త్రాల తీరుతెన్నులను మార్చుకోవాలని అన్నారు. అనంతరం సదస్సు సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సులలో ఆచార్య పార్థసారథి, ఆచార్య సౌజన్యలతో పాటు ఇతర అధ్యాపకులు పత్ర సమర్పణ చేశారు. సమావేశంలో డాక్టర్.ఐజాజ్ సుల్తానా, కన్వీనర్ డాక్టర్.తిరుపతి, డాక్టర్.భాస్కర్, డాక్టర్.శంకర్, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.యాదయ్య అనిల్, డాక్టర్.రాణి పాల్గొన్నారు.

Date: 23/08/2023, Edition: HYDERABAD MAIN, Page: 6
Source : https://epaper.navatelangana.com/

# పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిరాభివృద్ధి

## -పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి



వేద న్యూస్, హైదరాబాద్:

సామాజిక శాస్త్రాల అధ్యయనం పర్యావరణ పరిరక్షణ దృష్టికోణంలో జరగాలని, అప్పుడే మానవ సమాజం ఆరోగ్యవంతంగా వుండటమేకాక ఆర్థికవృద్ధి సాధించగలదని ప్రముఖ పర్యావరణ వేత్త ఆచార్య పురుషోత్తం రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల రాజనీతి శాస్త్రం, పరిపాలనా విభాగాల ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో రెండవ రోజు పురుషోత్తం రెడ్డి వక్తగా పాల్గొన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రధానమైనదని, ప్రపంచ యుద్ధాలు నాటి నుండి నేటి వరకు పర్యావరణంలో ఏర్పడుతున్న మార్పులు జీవవైవిద్యంపై పెను ప్రభావం చూపుతున్నాయని, సామాజిక శాస్త్ర వేత్తలు ఈ విషయంపై విస్తృతంగా చర్చించి తగిన పరిష్కారాలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అనంతరం మరో వక్త డా. వనమాల మాట్లాడుతూ మానవసమాజ అభివృద్ధికి శాస్త్రవేత్తలు నిర్మాణాత్మక సూచనలు చేయాలని అన్నారు. ఆచార్య శ్రీనివాసరెడ్డి తమ ప్రసంగంలో సామాజిక జీవనంలో వస్తున్న మార్పుల వలన ఏర్పడుతున్న సంక్షోభాన్ని నివారించే దిశగా సదస్సులో పత్ర సమర్పకులు చర్చించాలని అన్నారు. ఈ సదస్సులో న్యూజిలాండ్ నుండి సీనియర్ ప్రొఫెసర్ దెబీన జూమ్ ద్వారా మాట్లాడారు.

వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, కళాశాలల అధ్యాపకులు పత్ర సమర్పణ చేసిన ఈ సదస్సు నిర్వహణలో డా. అయిజాజ్ సుల్తానా, డా. తిరుపతి, డా. భాస్కర్, డా.శంకర్ పాలు పంచుకున్నారు.

నవతెలంగాణ

# సామాజిక శాస్త్రాల అధ్యయనంలో మార్పులు అవసరం



- ఆచార్య వి.ఎస్.ప్రసాద్

**నవతెలంగాణ - ధూల్ పేట్**

విద్యను కేవలం ఉద్యోగ, ఉపాధి మార్గంగా మాత్రమే చూస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు సాంకేతిక రంగాలవైపు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, కానీ విద్యకు ఉన్న లక్ష్యాలు అంతకంటే గొప్పవని నాక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ అన్నారు. సిటీ కళాశాలలో రాజనీతి శాస్త్ర, పరిపాలనా శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 3 రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక సంక్షోభానికి కారణాలను సరిగ్గా అర్థం చేసుకుని తగిన పరిష్కారాలను అందించడంలో సామాజిక శాస్త్రవేత్తల వైఫల్యం చర్చనీయాంశమని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, ప్రభుత్వాల పనితీరు, ప్రజాసేవలలో జాప్యం ఇలా అనేక అంశాలు ఇవ్వాళ సిలబస్‌లో చేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక విషయాలలో డిగ్రీలు చదువు తున్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సామాజిక శాస్త్రాలను చదువుతున్నారన్నారు. కానీ సామా జిక శాస్త్రాలను డిగ్రీల కోసం చదువుతున్న వారు ఆయా విషయాలలో లోతైన సమాజాభివృద్ధి కోసం అవసరమైన పరిశోధన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్కరణలు ప్రభుత్వాల ఒత్తిడితో కాక, సామాజిక అవస రాలకు అనుగుణంగా స్వేచ్ఛ వాతావరణంలో జరగాలని అన్నారు.

**సిలబస్, బోధనా పద్ధతులు మార్చుకోవాలి..**

అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సీతారామారావు మాట్లాడుతూ..సామాజిక శాస్త్రాలకు అనుగుణంగా సిలబస్, బోధనా, మూల్యాంకన పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా సామాజిక శాస్త్రాల అప్లికేషన్ మెథడాలజీని మెరుగుపరిచే విధంగా పరిశోధనలు జరగాలన్నారు. అప్లికేషన్‌కు అవకాశం ఉన్నందునే అందరూ టెక్నాలజీ పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్.భాస్కర్, డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.తిరుపతి, డాక్టర్.శంకర్, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.అరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Date: 25/08/2023, Edition: HYDERABAD, Page: 4
Source : https://epaper.navatelangana.com/



నవతెలంగాణ

# సామాజిక శాస్త్రాల అధ్యయనంలో మార్పులు అవసరం

- ఆచార్య వి.ఎస్.ప్రసాద్

**నవతెలంగాణ - ధూల్ పేట్**

విద్యను కేవలం ఉద్యోగ, ఉపాధి మార్గంగా మాత్రమే చూస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు సాంకేతిక రంగాలవైపు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, కానీ విద్యకు ఉన్న లక్ష్యాలు అంతకంటే గొప్పవని నాక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ అన్నారు. సిటీ కళాశాలలో రాజనీతి శాస్త్ర, పరిపాలనా శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 3 రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామాజిక సంక్షోభానికి కారణాలను సరిగ్గా అర్థం చేసుకుని తగిన పరిష్కారాలను అందించడంలో సామాజిక శాస్త్రవేత్తల వైఫల్యం చర్చనీయాంశమని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, ప్రభుత్వాల పనితీరు, ప్రజాసేవలలో జాప్యం ఇలా అనేక అంశాలు ఇవ్వాళ సిలబస్‌లో చేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక విషయాలలో డిగ్రీలు చదువు తున్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సామాజిక శాస్త్రాలను చదువుతున్నారన్నారు. కానీ సామా జిక శాస్త్రాలను డిగ్రీల కోసం చదువుతున్న వారు ఆయా విషయాలలో లోతైన సమాజాభివృద్ధి కోసం అవసరమైన పరిశోధన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్కరణలు ప్రభుత్వాల ఒత్తిడితో కాక, సామాజిక అవస రాలకు అనుగుణంగా స్వేచ్ఛ వాతావరణంలో జరగాలని అన్నారు.

**సిలబస్, బోధనా పద్ధతులు మార్చుకోవాలి..**

అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సీతారామారావు మాట్లాడుతూ..సామాజిక శాస్త్రాలకు అనుగుణంగా సిలబస్, బోధనా, మూల్యాంకన పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా సామాజిక శాస్త్రాల అప్లికేషన్ మెథడాలజీని మెరుగుపరిచే విధంగా పరిశోధనలు జరగాలన్నారు. అప్లికేషన్‌కు అవకాశం ఉన్నందునే అందరూ టెక్నాలజీ పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్.భాస్కర్, డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.తిరుపతి, డాక్టర్.శంకర్, డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.అరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Date: 25/08/2023, Edition: HYDERABAD, Page: 4
Source : https://epaper.navatelangana.com/